**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
తేది : 05 నవంబరు, 2022.

**ఇప్పటం గ్రామంలో కూల్చివేసిన ఇళ్ళను ప్రభుత్వమే తిరిగి నిర్మించి ఇవ్వాలి.**

గుంటూరు జిల్లా తాడేపల్లి – మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలోని ఇప్పటం అనే చిన్న గ్రామంలో రోడ్డు వెడల్పు పేరిట ఇళ్ళు కూల్చివేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. కూల్చిన ఇళ్ళను తిరిగి పునర్నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

గ్రామానికి వచ్చే రహదారులు వెడల్పు చేయకుండా ఆర్టీసి బస్సు కూడా వెళ్ళని చిన్న గ్రామం లోపల రోడ్డు 120 అడుగులు వెడల్పు చేయడానికని ఇళ్ళు కూల్చివేయడం, రాజకీయ కక్షతోనే చేశారన్న అనుమానాలకు తావిస్తున్నది. నగరపాలక సంస్థ ఇదే రోడ్డుకి ఇరుప్రక్కలా మురుగు కాలువలు నిర్మించినప్పుడు ఈ అంశాన్ని ప్రస్తావించకుండా, హఠాత్తుగా ఆక్రమణల పేరుతో కూల్చడం అన్యాయం. పార్టీలకతీతంగా ప్రజలందరి సంక్షేమాన్ని గురించి పాటుపడుతున్నానని చెబుతున్న వైసిపి ప్రభుత్వం ఇటువంటి కక్షపూరిత ధోరణితో వ్యవహరించడం సరైంది కాదు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి కూల్చివేసిన ఇళ్ళ స్థానంలో కొత్త ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి